# GOVERNMENT DEGREE COLLEGE, JAMMALAMADUGU

## THE NEWSLETTER, DECEMBER-2021

National Mathematics Day was celebrated in our College on 22nd December, 2021to commemorate the birth anniversary of our great Indian legendary Mathematician Sri Srinivasa Ramanujan. On this august occasion, several competitions were organized to students within the campus to encourage and promote their intellectual abilities who attended our college from various Junior Colleges in and around Jammalamadugu town. Later, a small get-together was arranged to celebrate the occasion presided by our beloved Principal, Dr. A C R Diwakar Reddy. Sri Ravindra Reddy, Correspondent and local eminent Mathematician was invited as the Chief Guest for this celebration. He addressed the students on the importance of Mathematics and how to understand Mathematics in a better and easier way. He also discussed the opportunities to the Mathematics students for their better future endeavors. Principals from various Govt Jr Colleges, Mylavaram, Jammalamadugu (Both Boys & Girls), Nossam along with their teaching fraternity graced the occasion as special Guests of honour. Prizes were distributed at the end to the selected students for their outstanding performance in the competitions conducted in our college.

**PHOTO GALLERY ON NATIONAL MATHEMATICS DAY, GDC-Jammalamadugu**












## ఘనంగా శ్రీనివాస రామానుజన్ 135 వ జయంతి వేడుకలు




ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న అధ్యాపకులు

**జమ్మలమడుగు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మొదటి ముగ్గురికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం బాలాజీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి గణితం యొక్క ప్రాముఖ్యతను, వాటిని సులభంగా అర్థం చేసుకునే పద్ధతులను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, మైలవరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణ్‌రెడ్డి,ప్రభుత్వడిగ్రీకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి

జమ్మలమడుగు, డిసెంబరు 22,
ప్రభాతవార్త:



జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంఆ నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పరిసర ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో పరిసర జూనియర్ కళాశాల నుంచి విచ్చేసిన 200 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యా సంస్థ బాలాజీ హైస్కూలు కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి మైలవరం జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ నాగభూషణ్‌రెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి నాగభూషణం ప్రత్యేక అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కడప వార్త Thu, 23 December 2021
https://epaper.vaartha.com/c/65138

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు క్లస్టర్ బృందం, న్యూస్‌టుడే:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రొద్దుటూరు క్లస్టరు పరిధిలోని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల పరిధిలోని పలు విద్యాలయాల్లో బుధవారం విద్యార్థులు గణిత దినోత్సవాన్ని జరుపుకొన్నారు. జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ కళాశాల విద్యార్థులు 200 మందిని ఆహ్వానించి పోటీ పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విజేతలకు బాలాజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి విచ్చేసి గణితాన్ని సులభంగా అర్థం చేసుకునే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో మైలవరం ప్రిన్సిపల్ నాగభూషణ్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

